మానవుడుగా జీవించదలచిన

ప్రతిమానవుడు గమనించవలసిన

పౌరభావము

పౌరహక్కుల రహస్యములు గ్రహించుట ప్రతివారి కర్తవ్యము

డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్య

మునిసిపలు పరిపాలనను కాంగ్రెసు ఎట్లు సంస్కరించగలదో అనుసంశయము పదేపదే కలుగుచున్నది. ఇందుకు సమాధానము అతిసులభము. దేశమంతటను పౌరహక్కుల గూర్చిన విషయములను వాటి వృద్ధిచేయుటయే ఉపాయము. ప్రస్తుతము మనప్రజలలో ఇట్టిది లేనేలేదని చెప్పుట మిగుల శోచనీయము, అజ్ఞాకరము. ఈవిధానమును పలువిధములుగ ఉదహరింపవచ్చును,

వీధిలో పోవుచుండగా వీధికాలువ తెరువబడి నీరు వృథాగ క్రిందపోవుచుండెను. నీరు పట్టుకొనుటకు ఎవ్వరును ఉండరు, '(కొన్ని కొళాయిలు చేతితో నొక్కిపెట్టుకొన్నంతసేపు మాత్రమే నీరువచ్చును, అట్టికొళాయిలకుకూడ ఒక చిన్నరాయి అడ్డముపెట్టి చేతితో అదమకుండనే నీరువచ్చునట్లు కొందరు యుక్తి పన్నియున్నారు,) ఆనీరులు ఊదారిలో పోవుచుండును. నీరు వ్యర్థముగ క్రిందికి పోవుచుండును, ఇందరిలో ఒక్కరికూడ ఆకొళాయిని మూయవలెననికాని అట్లు తెరచిపెట్టిపోయినవారిని కనిపెట్టి బెదరించవలెనని గాని తోచదుకదా!

మరియొక ఉదాహరణ మనదేశములో మనము ఆకులలో భోజనముచేయుట సహజము వారివారికి ఇంటిలో కూరగాయలకుప్ప, పెంటకుప్ప చేరుచుండును ఒకరింటిలోని కుప్పను ఎదురింటివాకిట విసరివేయుట అలవాటు ఇట్టి అలవాటు నింద్యము.

తనయింటి వాకిలిముందు శుభ్రముగ నుండవలెనని, తనయింటికుప్ప ఎదురింటిముందువేసి ఎదురింటివాకిలిని అపరిశుభ్రము చేయించుట తప్పు. మన ఇల్లు ముందు శుభ్రముగాయుండవలెనన్న యిరుగుపొరుగుయిండ్లుగూడ అట్లనే ఉంచవలెను ఇంటికుప్ప ఎదురింటిముందు వేసినట్లే, ఎదురింటివారును తమయింటికుప్పను మనయింటిముందరవేసిన నేమగును? యీమాత్రము స్వల్పసూత్రమును గ్రహింపగలిగిన ఎవరింటిలోనికుప్పను వారింటిముందే వేసికొందురు. ఇండ్లపెంట కుప్పలను మార్చుకొనగోరరు

మరియొకవిషయమేమన, యింటికుప్ప వీధిలోవేయునప్పుడు చక్కగ ఒకప్రక్కగ వేయవలయును. ఉదయముననే వేయవలయును అన్నసంగతి అందరికీ తెలియదు ఉదయముననే కుప్పబండి వచ్చులోపుగా కుప్పను బయటకొకివేసిరయెడల కుప్పవాడు దానిని బండిలో యెత్తుకొనిపోవును అట్లుగాక కుప్పబండి వెళ్లిపోయినవెనుక యథాసాధకాలము గా

మనము కుప్ప రోడ్డులోవేసినయెడల అకుప్ప బండివచ్చువరకు వీధిలోనే యుండవలసివచ్చును గాలివీచునప్పుడెల్ల ఇటునటు చెదరును వీధంతయు కుప్పతో నిండియుండును

అన్నిటికన్న మరొకదురభ్యాసము కలదు అనేకకుటుంబీకులు తమపిల్లలచే వీధులలో మలమూత్రముల విసర్జింపజేయుదురు. ఇట్టిది అన్నివిధాల అపవలయును

పిల్లలమాట అటుండనిండు కొందరు పెద్దవారుకూడ సిగ్గుబిడియములులేక యింటిముందుగనే మూత్రవిసర్జనచేయుట చేయుచున్నారు వీధిలో అనేకులు నడచుచున్నారనిన్నీ, ఇంటిలోనుండి ఎవరైనను బయటికివచ్చెదరేమోననీ, ఆవంతయు లజ్జింపరు

చిన్న సందుగొందులా ఉండిన చాలును. అంతయు ఖరాబు, అసందులే అందరికి బహిర్భూములు. మలవిసర్జనము, మూత్రవిసర్జనము, అంతయు నక్కడే. చూచుటకు అసహ్యము, దుర్వాసన, అదారిపోవుట అమితకష్టము, మనుష్యులునడచుదారులను యిట్లు పాడుచేయుచున్నవారిని మునిసిపాలిటీపోలీసులు నిరోధించలేకున్నారు

బండ్లనుగూర్చి, రోడ్లనుగూర్చి తెలిసికొనవలసియున్నది.

వీధులలో పోవునపుడు ఎల్లపుడును ఎడమవైపుననే పోవలెను, అక్కడక్కడ గుప్యాభాషణములు, లేక జగడములు జరుపుచుండిన బండ్లువచ్చుశబ్దము వినకనో బండ్లను అడ్డముఅయినందువల్లనో ప్రమాదములు జరుగుటకు తావిచ్చుచున్నాము. బండ్ల తోలువాండ్రేమిచేయగలరు దారిపోవువారి సహకారము లేదుకదాయని వారేగదా బండితోలువారు! పరధ్యానమువలననో బుద్ధితక్కువవలననో దారికడ్డుగనున్న జనమును సుమారు ఇరువదిగజములదూరమునుండి వేగముగ తోలుకొనివచ్చుచున్న బండితోలువాడు తప్పింపగలడా.

వేగముగ పోగలబండ్లను నడపువారు, దారినడచువారు అన్యోన్య సహకారముతో ప్రవర్తించవలెను

ఇంటి రహస్యములగూర్చి మాటలాడుట, లోకాభి రామాయణముచు ముచ్చటించుట ఇంకను అనేకములు అన్నియు నడివీధిలోనే

నాలుగువీధులు కలియుకోట్లుకూడ మన పట్నములో అంత విశాలముగలేవు గనుక అ గారివచ్చు బండ్ల వేగమును నిరోధించవలెను

లేకున్న అపాయములు, ప్రమాదములు తప్పవు

వీధిలోని పోలీసువాడును కొన్నిసందర్భములయందు రోడ్డ సౌకర్యములకు అభ్యంతరము కల్పింపగలడు డ్యూటీపైయుండునపుడు మిగతపోలీసు వారిని దగ్గరచేర్చి, ఇంటివిషయములలో, బయటివిషయములలో వూరిలోని దుష్టపరిచారమును గూర్చియో, ఏదోంగిలనమును గూర్చియో, కాంగ్రెసుప్రభుత్వ ఉద్యోగ స్వీకారమునుగూర్చియో ముచ్చటించును, ఏది ఎట్లున్ననేమి కర్తవ్యమును మరచిపోవును, అట్టివానికితన కర్తవ్యమును బోధించవలెను. అసలుఏమియు తెలియనిఅమాయక పాంథులకు అడ్డువచ్చి వారిసౌకర్యములకు అభ్యంతరముకలిగింపరాదు

వీధులలో ఉమ్మివేయుట మరియొక దురభ్యాసము. ముందుగ ఉమ్మివేసి వెనకనే వదున్నా దానినే తొక్కుట, అబ్బా ఎంత అసహ్యము. పాదరక్షలుకూడ లేకుండ నడిచెదరు దాక్షిణాత్యులు అదిచూచి విభ్రమమొందెదరు కొత్తరాహీలు, ఎవరెట్లయిననేమి పాదరక్షలున్నను లేకున్నను, అగుపడినచోట ఉమియుట అసహ్యము ఇండ్లు, వాకిళ్లు, గోడలు, వరండాలు, అంతయు ఎర్రగ ఉమ్మితో నిండియుండును

ఇంటికివచ్చిన అతిథి ఇంటిముంగిటలో ఉమ్మివేయును ఇంతకన్నను అసహ్యము చీదుట. చీదగానే ప్రక్కనయున్న ఏగోడకో స్తంభమునకో అప్రేళ్లను రుద్దుట, లేదా తూర్పునే వస్త్రీలకు వ్రాయుట

నశ్యమువేయుట పైవానికన్న ఏమాత్రము తీసిపోలేదు రెండువ్రేళ్లనందున పొడిపట్టుకొని ముక్కుదిముట కై పిలువబడ్డప్పుడు అహాదుమునంతమేజాపైచల్లి, ఆప్రేలిని మేజాగుడ్డను తుడిచి, అప్రేలితోనే, కడుగను కడుగకుండ అపండ్లను తినెదరు. అహా! ఎంత అనందము, రుచి!

బీడీలు, సిగరెట్లు, చుట్టలుపట్టువారు కనబడ్డచోట ఉమియుదురు రైలుప్రయాణీకులు చుట్టలుపట్టువారు రైలుబండినిండుగా ఉమియుదురు.

ఇట్టి దురభ్యాసములను అరికట్టవలెను.

మనము అభివృద్ధిచేయవలసినది యిట్టి పౌరహక్కులు.

పెట్టని దీపాలు

- కాయకష్టమువల్ల జీవించే నిరుపేద కుటీరాలలో—
- సిరిసంపదల తులతూగేవారి ఉన్నత సౌధరాజాలలో—

స్త్రీలే పెట్టనిదీపాలు

అందువల్లనే

- స్త్రీల ఆయురారోగ్యాలు
- స్త్రీల అందచందాలు
- స్త్రీ ముద్దుమురిపెములు

అంతముఖ్యం

గర్భాశయ రోగనివారణతో ఆయురారోగ్యాలు
సహజ ఋతుప్రవర్తితో అందచందాలు
సంతానముతో ముద్దుమురిపెములు చెల్లించాలి

"లోధ్ర" సేవిస్తే

ఆరోగ్య జీవనము
సౌందర్య పోషణము
సత్సంతానము

తథ్యం   తథ్యం   తథ్యం

"లోధ్ర"అన్ని మందుల షాపులలోనమ్ముకొనును

కేసరికుటీరం

రాయపేట :: మద్రాసు

Oriental
Commercial Bank Ltd.,

Phone } 701 / 749   Abid Road, Hyderbab,Dn. / Pathargatty "   Gram { 'Coin''

అసాధారణఅవసరములోడబ్బు?

సామాన్య ఆదాయము దినవ్యయముల కై వ్యయమగుచున్నప్పుడు అసాధారణ సమయములందు డబ్బెక్కడినుండి వచ్చును! అంటే మీసౌకర్యార్థమై నెలకొల్పబడిన **ఓరియంటల్ కమర్షియల్ బ్యాంకులో** రెండు రూపాయిలనుండి ప్రారంభించి **సేవింగ్సు బ్యాంకు** ఖాతాదారుని చేరుము. అప్పుడు నీ యిష్టానుసారము యాత్రలు, వినోదములు, స్నేహితుల కలయిక అనుభవించుచుందువు ప్రతిరోజు ఒకపర్యాయము డబ్బుతీసికొనవచ్చును. నిలువవున్నడబ్బుపై **నూటికి నాలుగురూపాయాలు** వడ్డీ.

తదితర బ్యాంకు వ్యవహారములుకూడా.

"కోయిన్" } అబిదురోడు, హైదారాబాదు-దక్కన్. పత్తర్‌ఘట్టి "   టెలిఫోన్—"701" " 749

Branch,--RAJAHMUNDRY   రాజమండ్రిలోకూడ మాబ్రాంచి కలదు.

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ (లిమిటెడ్)

మచిలీపట్టణము

స్థాపితము: 1925

మితవ్యయముతోడను, పరిపాలనా సౌష్ఠవముతోడను

దినదిన ప్రవర్ధమానమగుచున్న ఆంధ్రభీమాసంస్థ

జయప్రదముగా మూడు వ్యాల్యుయేషన్లు ముగించినది.	మొదటినుండియు పట్టాదారులకు బోనసు యివ్వగలిగినది.

పట్టాదారులకు అనమానమయిన ప్రయోజనములు

ఏజంట్లకు అనేక సదుపాయములు

ఆలసింపక

నేడే మాకంపెనీలో మీజీవితమును భీమాచేయండి

గా. జగన్నాథం
చీఫ్ ఏజంటు,
కె జీరా, సికింద్రాబాదు. (నైజాం)

య. మంగయ్య బి.ఏ.బి.ఎల్.,
కార్యదర్శి.

సెకండరీ విద్యాదశలో

మాతృభాషలో బోధ

విద్యాశాఖ వారి ఆలోచనలో గలదు

లింగాయతుల రాయబారుల విజ్ఞప్తికి ప్రధానామాత్యుని సమాధానము

హైదరాబాదు (దక్కన్)

హిజ్ యక్సలెన్సీయగు ప్రధుత్వాధ్యక్షుల వారి వద్దకు లింగాయతు ప్రతినిధులు విన్నవించుకొనిన విషయమై పత్రికలలో తప్పు వార్తలు వచ్చియుండుటచే, ఆప్రతినిధులకు హిజు యక్సలెన్సీగారు రొసగిన సమాధానములను గూర్చి ఈక్రింది ప్రభుత్వప్రకటనము చేయబడుచున్నది

హిజ్ యక్సలెన్సీ అధ్యక్షులవారు గా॥ రాజకీయశాఖ మంత్రితోను, గా॥ ఆదాయశాఖ మంత్రితోను, రాజ్యాంగవిషయ కార్యదర్శితోను కలిసి [illegible] నాడు నైజాం వీరశైవ కేంద్రసంఘము (ఉద్గీరు)నియొక్క విన్నపమును స్వీకరించిరి, వారలవిజ్ఞప్తికి సమాధానమొసగుచు ఆ రాయబారులు తనను గూర్చి అంత మృదువుగా చెప్పినమాటలకు కృతజ్ఞతను తెలియబరచిరి. ఆరాయబారులు లింగాయతుల పక్షమున వెల్లడించిన భక్తివిశ్వాసములను తాము స్వయముగా మనువ. నిజాం ప్రభువుగారికిని ఘనతవహించిన బరారు యువరాజు గారికిని తెలియబరచెదమనిరి. విజ్ఞప్తిని వివేకముతో మృదుశైలభాషలో వ్రాసినందుకును, సంస్థానముయొక్క విహిత పారమార్థికాభివృద్ధిలో పాల్గొనుటకు స్వీయమతస్థులకుగల కోరికను వెల్లడించినందుకును, ప్రభుత్వాధ్యక్షులవారు వారలను అభినందించిరి. ఆవిజ్ఞప్తిలో తెలుపబడిన కోరికలను, ఏశాఖ ఏఏ శాఖలకు సంబంధించినవో ఆయాశాఖలన్నియు జాగ్రత్తగను, ఆదరముతో తప్పక విచారించునట్లు చేయుటకు ఈ మాత్రము చాలు ప్రభుత్వాధ్యక్షులవారు చెప్పిరి విద్యావిషయములలో, సరియైనవిద్యను నేర్పించుటకును, ఏవైనలోపములున్నచో వాటిని తొలగించి మంచిఏర్పాట్లు చేయుటకును గా॥విద్యాశాఖ మంత్రికిగల ఉత్సాహముకంటె సరియొకటి పూచీవిద్యకు సంబంధించిన విషయముల లో లింగాయతులు అనుభవించుచున్న అసౌకర్యములనుగూర్చి ఆదరముతో ఆలోచించజాలగలదనుటకులేదు. మహారాష్ట్ర సాహిత్యపరిషత్తు సందర్భమున మహోఘనతవహించిన నిజాం ప్రభువుగారిపక్షమున, వారిప్రభుత్వము సెకండరీదశలో మాతృభాషలో విద్యనేర్పు పద్ధతిని ఏర్పాటుచేయుట ఎట్లుఅనువిషయమును ఆలోచించుచున్నదని ఒకసందేశము పంపబడియుండెను ఇంకను ఈవిషయము విద్యాశాఖయొక్క ఆలోచనలో నున్నదని మాత్రమే తాను చెప్పగలనని ప్రభుత్వాధ్యక్షులవారనిరి, ఇట్లే, హిందువులలో ఇతరశాఖలకంటె తమను వేరుగాజూచి, తమజనసంఖ్యకు తగినన్ని ప్రభుత్వోద్యోగములను తమకిప్పించవలెనని లింగాయతుల ప్రతినిధులు కోరియుండిరి, ఈవిషయమై ప్రభుత్వాధ్యక్షులవారు సమాధానమిచ్చుచు, మొత్తముమీద ప్రభుత్వోద్యోగము లన్నిటినిగూర్చిన విషయము పరిశీలించబడుచున్నదనియు, దాని విచారణకై ఆర్థికమంత్రియొక్క అధ్యక్షతన ఒకఉపసంఘ మేర్పరచబడినదనియు చెప్పిరి, ఆదాయ, వాణిజ్యశాఖలమంత్రి కూడ అక్కడనే యుండినందుకు ప్రభుత్వాధ్యక్షులవారు సంతోషించుచు, పారిశ్రామికుల యొక్కయు, వ్యవసాయకుల యొక్కయు కష్టములను నివారించుటలో ఆ మంత్రిగారికిగల శ్రద్ధనుబట్టియే వ్యవసాయమునందును పరిశ్రమలయందును లింగాయతుల స్థితినిగూర్చి విజ్ఞప్తిలో కోరబడిన కోరికలనుగూర్చి సర్వవిధముల ఆలోచించబడునని నమ్మియుండవచ్చుననిరి. విజ్ఞప్తిలో గ్రామ పరిశ్రమలనుగూర్చి చెప్పు సందర్భములో మార్కెటింగు బోర్డుల నేర్పాటుచేయవలెనను మాటవలన తనకు చాల సంతోషము కలిగించినదని ప్రభుత్వాధ్యక్షులవారు చెప్పి, ఆ విషయమును గూర్చి విచారణచేయుటకు సామర్థ్యముగల శాఖచే విచారణచేయించెదమని చెప్పిరి. ఇట్లే క్లిగోస్వాదివంటి పారిశ్రామిక నివాసములను ఏర్పాటుచేయు విషయమై విచారణచేసెదమని చెప్పిరి సంస్కరించబడిన శాసన సభలో లింగాయతుల ప్రతినిధుల నుంచుటనుగూర్చి, ప్రభుత్వాధ్యక్షులవారు వివిధములైన అవసరములుగలవారలందరికిని ప్రభుత్వముతో ఇప్పటికంటె గట్టిసంబంధమును కలిగించుటకు ప్రత్యేకముగ నియోగించబడిన ఒక ఉపసంఘమువారు ఆలోచించుచున్నారనియు, వివిధపద్ధతులను సూచించుటకు ఆ ఉపసంఘమువారు కోరబడినారనియు, రాయబారుల విజ్ఞప్తినుండి, ఆఉపసంఘమునకు సంబంధించినభాగములను ఆ ఉపసంఘాధ్యక్షులవారికి పంపగలమని చెప్పుచు, ఈ విషయములో ఉపసంఘ నివేదిక ప్రభుత్వమువారికి చేరి ఆవిషయములో ప్రభుత్వమువారికొత్తానము అగుపడితేవరకు తాము ఇటుగాని అటుగాని నిర్ధారణగా తేల్చి చెప్పజాలమనియు చెప్పిరి.

ఇపుడు లింగాయతులకు అదర్శములుగ నున్న 12వ శతాబ్దినాటికారల గొప్ప గురువుగారి ఆత్మబోధ సిద్ధాంతములు సాంఘిక సిద్ధాంతములు తమకు చాల సంతృప్తికలిగించినవని హిజ్ ఎక్సలెన్సీ ప్రభుత్వాధ్యక్షులవారు చెప్పిరి.

చికిత్సలేని

రోగమేలేదు

క్షయ, హిస్టీరియా, మధుమేహము, శ్వాసము, పక్షవాతము, పురుషత్వహీనము మొదలగు రక్తవీర్య సంబంధ రోగములు గ్యారంటీగా కుదుర్చబడును

ప్రొఫెసరు జి. పి. శాస్త్రి
రాజవైద్యులు.
యస్ ఏ., ఏ.వి. బి.ఆర్.,
ముర్లీధర్ బాగ్, హైద్రాబాద్.

కాస్టోఫీన్: కాస్టర్ ఆయిల్ చాకోలేట్సు

ఆముదము త్రాగునపుడు పిల్లలకు ఎంతదుఃఖము కలుగును! ఇకముందుపిల్లలకు ఆముదము ఇయ్యవలసిన పనిలేదు. ఏలయనగా శాస్త్రజ్ఞులు ఆముదముకు బదులుగా "కాస్టోఫీన్ కాస్టర్ ఆయిల్ చాకొలెట్సు" అను పేరుగల ఒక శ్రేష్ఠమైన పదార్థమును సృష్టిచేసియున్నారు.

నమ్మకమైన వీటిని పుచ్చుకొనుట మిఠాయివలె తియ్యగానుండును. సౌమ్యముగా నుండియు, సంపూర్ణమగు గుణమును ఇచ్చునని డాక్టరులు, నర్సులు వీనిని వాడుచున్నారు అవి చిన్నపిల్లలకు ఎట్లో పెద్దవారికికూడ అట్లే లాభప్రదములు. ఎప్పుడు ఒక సీసా దగ్గర ఉంచుకొనవలెను.

ఏజంట్లు: కింగ్ అండుకో కెమిస్టులు—హైద్రాబాదు-దక్కన్.

CASTOPHENE
CASTOR OIL CHOCOLATES

మద్యపాన నిషేధము
ఈడుగ జాతి

కొ. కిష్టయ్య

ఇటీవల నిజాం రాష్ట్రమందలి యున్ని జిల్లాలలో మద్యపాన నిరోధక ఉద్యోగ్నమను ఆ జరుగుచున్నది. గోలకొండ దేశమందలి నాలుగు వర్ణములు నాలుగువందల జాతులుగా వరివిల్లిన సురాపాన విక్రయవృత్తి నవలంబించినవారి గౌడులనియు చెప్పుదురు. ఇబ్బందిగా ఈ వృత్తిని నీచముగా తలంచుటచేత నే ఈనులాలు నైతము కల్లుదగాలకెండి పేరుగా వాడబడెను. మద్యపాన క్రయము అభివృద్ధిలో నున్నంతవరకు ఈ గౌండ్లజాతియు ఆర్థికముగా, లౌకికముగా సాంఘికముగా ఉన్నతస్థితిలో నుండెను. మద్యపాన విక్రయవృత్తి నవలంబించినవారే హాయిగా జీవనము గడుపుటగాక ప్రభుత్వ ఆదాయమును హెచ్చెను.

ఇంతవరకు మద్యము మనాదులు నాగరికతా చిహ్నముగా నెంచుచుండిరి. పెండ్లిండ్లలో చావులలో పండుగలలో సన్యాసులలో గొప్పవారిలో చిన్నవారిలో సురాపానమునకు మంచి పలుకుబడియుండెను. సురాపానమే లేకున్న ఆల్లరులు, కలహములు, న్యాయస్థానములలో కేసులు [illegible]

[illegible]

[ఇంకా వున్నది]

గోలకొండపత్రిక

ఈశ్వర నామ సం॥ర ఫాల్గుణ బ॥ ౧౩

సోమవారము

ఉస్మానియా విద్యాపీఠ నివేదిక
౧౯౩౭౩౮ సం॥

౧

ఉస్మానియా విశ్వ విద్యాపీఠము యొక్క ౧౯౩౭ సం॥ నివేదిక సుమారు ౧౯౩౮ సం॥ అంతములోగా వెలువడి యుండవచ్చును. అది మొదట ప్రకటించబడెనో గాని, మాకు చేరుటకు మాత్రము అది న్యాయముగా వెలువడి యుండవలసిన కాలముకంటె ఒక్క సంవత్సరమునకు మించిన ఆలస్యమైనది. [illegible]

[illegible]

హాజరుకావలసిన రోజులలెక్కను ఒక్కటిగ చేయుటకై క్రొత్త నిబంధనలు చేయాబడెను. ఆర్ట్సు, సైన్సు, లా, థియాలజీ ఫ్యాకల్టీలలో ట్యూటోరియల్ తరగతుల ఏర్పాటుకు ఒకస్కీము [illegible]

[illegible]

మతశాఖాధికారి హితవు

(గోలకొండ విలేఖరి)

భువనగిరి, మార్చి ౨౫

సుమారు ౬ మాసములనుండి యిచ్చటి బాలగణపతి యూరేగింపు విషయము ప్రభుత్వము వారిచేత విచారింపబడుచున్నను బాలగణపతికి పద్ధతికలుగు మార్గములింకను ఏర్పడకున్నట్లు లేదు. ఈవిషయముగురించి మసీదుకు ముందునుండి వాద్యములు వినుచును, వాద్యములు లేక ఊరేగింపులు తీసుకవెళ్లుటకు [illegible] హిందూముస్లిముల సుళహనామాలు జరిగినను నేటికిమాత్రము యింతవరకు లభించలేదు.

ఇటీవల మతశాఖాధికారులగు మౌల్వీ సయ్యదు యాకూబు సాహెబుగారు దయచేసిన సందర్భమున భజనలు, సేవలు అనుమతి బడయని ది చేయగూడదనియు, దమ్మిడీ కాగితముపై రెండువాక్ల దరఖాస్తు యిచ్చినవెంటనే అనుమతి ప్రసాదించబడునని ప్రజల కుద్బోధించిరి కాని మాసములకొలది ప్రయత్నించినను అనుమతిబడయని రహస్యము మీకు విశదపరచెదరా?

శివాలయము విషయము

గ్రామమందలి శివాలయ ప్రహరిగోడను పెట్టించుటకు ప్రభుత్వమువారికి దరఖాస్తుపెట్టి సంవత్సరము కావచ్చుచున్నది కాని యింతవరకు [illegible]

[illegible]

మద్యపాన నిషేధము

[illegible]

వైశ్య యువకులకు సుమారు మూడువారములనుండి పండరిభజన నేర్పుచున్న ఖమ్మం కాపురస్థులగు చందా కృష్ణమూర్తిగుప్తాగారు భజనలందు జాతీయగీతములు జేర్చిన యెంతయో లాభముకలుగు నవకాశము గలదు.

ఆదర్శమైన సహనశీలత

(గోలకొండ విలేఖరి)

ఆస్టూరు, మార్చి ౨౬

ఈ గ్రామము బీదరునగరమునకు రెండుమైళ్ళ దూరమునగలదు. ఇచ్చట బహుమని వంశీయుల దర్గాలను, సుమారు ౨౦౦ [illegible]

[illegible]

హానా సంస్థానములో స్త్రీల సత్యాగ్రహము
ప్రజల, పోలీసు సంఘర్షణ
జప్తుచేయబడిన గోధుమలు రైతులు నిర్భయముగా లేవనెత్తుట

అహమదాబాదు, మార్చి ౨౬

హానా సంస్థానమునందు పోలీసు, స్త్రీల మధ్య సంఘర్షణము జరిగినటుల వార్తలందులున్నవి.

సంస్థానమునకు చెందియున్న యితోధా గ్రామమునందు సంస్థానాధికారుల ఆజ్ఞానుసారము [illegible] ౩౦మంది పశ్త్రస్త్రీ [illegible] శాఖవారు పొలమునుండి ధాన్యములేపి పోటారు లారీలలో నింపుచున్న విషయము తెలియగనే డంకా వాయించి సుమారు ౨౦౦ స్త్రీలు ఆప్రదేశమునకువచ్చి లారీలనుండి గోధుమలు తమ అధీనమునకు చేర్చుకొనిరి. ఈ సంఘర్షణమువలన ఒకస్త్రీ గాయపడినది. వెంటనే అహమదాబాద యందాస్పత్రిలో చేర్చబడెను.

పోలీసువారు రెండవ గ్రామమునకేగి ధాన్యము పునఃకూర్చ ప్రయత్నించిరి. అడ్డుతగిలిన స్త్రీలను పోలీసువారు బల్లెములతో గాయపరచిరి. [illegible] పై నుండి లారీల తీసుకవెళ్లుటకు పోలీసువారికి చెలిపిరి, కాని పోలీసువారు బలవంతముగా బాలికలనుకేపి ప్రస్థాన పరచబెట్టిరి.

మతోత్సవ నియమావళి ఉల్లంఘన అభియోగము

(గోలకొండ విలేఖరి)

నిజామాబాదు, మార్చి ౨౩

ఆర్యసమాజకు లయిదుగురు. మతోత్సవ నియమావళి ఉల్లంఘించినారని స్థానికరక్షకశాఖవారు తెచ్చిన అభియోగము మున్సిఫ్ న్యాయస్థానములో ప్రభుత్వపక్షమున సాక్ష్య [illegible] మిగతవారిపై నేరము మోపబడినది. విన్ప ప్రభుత్వపక్షమున విచారింపబడిన సాక్షులను నిందితుల న్యాయవాది శ్రీనివాసరావు విద్యాలంకారుగారు తిరిగి క్రాసుపరీక్ష చేసిరి. నిందితుల సాక్ష్యముకొరకు అభియోగము ఖుర్దాద్ ౫ తేదికి వాయిదావేయబడినది.

అభియోగ విచారణవినుటకు వచ్చిన ప్రజలకు న్యాయస్థానములో ప్రవేశమునకు యింతవరకు యేయాటంకము లేకయుండెడిది. యిప్పుడు న్యాయాధిపతి న్యాయవాదులు, కక్షదారులు తప్ప యితరులెవరు న్యాయస్థానములో ప్రవేశించకూడదని ఆజ్ఞ ఆయినటుల దర్శించారు చూడవచ్చిన ప్రజలకు తెలియవచ్చును. [illegible] మహాశ్యుడియుకు [illegible] న్యాయస్థానములో ప్రవేశించుట నంభవించినది.

పెట్టెనిరాకరణ

[illegible]

వ్యాయామ ప్రదర్శనము

(ఒక విలేఖరి)

జగత్యాల, మార్చి ౨౫

బెంగుళూరు నివాసులగు ప్రొఫెసర్ ఆర్. రామచంద్ర శెట్టిగారు ౨౦ మార్చి తేదిన శ్రీ రామమందిరములో వ్యాయామ బలాదులను ప్రజలకు బోధించుచు బలప్రదర్శన మొనర్చిరి. వివిధ ఆసనములవలన కలుగులాభములు ప్రజలకు జూపుచు యువకులకు బాలురకు తగువ్యాయామశాల పురమునందు ఏర్పరచుటకు ప్రజల నుద్బోధించిరి.

యజ్ఞము

చైత్రశుద్ధ౧ నుండి ధర్మపురియందు జరుపబడనున్న యజ్ఞమునకు శ్రీ సంగ్రామసెట్టి వరదాచార్యులు గ్రామములందు సంచారము సలుపుచు విరాళములు ప్రోగుచేయుచున్నారు.

క్షామబాధ

(ఒక విలేఖరి)

[illegible] మార్చి ౬

క్షామాంతమునందు మరుయముల ప్రకృతిమారుచలి, [illegible] జ్వరబాధకు లగుచున్నారు.

ఈసంవత్సరము సకాలవర్షములు లేకుండెను. కొన్నిస్థలములందు దట్టవర్షము లుండెను. అందువలన [illegible]

పాలెములో, వైదిక పుస్తకాలయ పునరోద్ధరణ

(గోలకొండ విలేఖరి)

నిజామాబాదు మార్చి ౨౪.

ఇది అర్మూరు తాలూకాలోని గ్రామము. ఇటీవల జిల్లా అంధ్రజనసంఘ కార్యదర్శి దుక్కా రెడ్డి, అభివృద్ధిపక్ష అధ్యక్షుడు నారాయణరెడ్డిగారలు, లింగప్పశ్రీ. రాజేశ్వరరెడ్డి, వడ్డూరి రాజారాం. డి. వి. స్వామి రామారెడ్డి సత్యనారాయణగార్లతో సహా పాలెముగ్రామము [illegible]

[illegible]

ఈ గ్రంథాలయము [illegible] ఇంతే గాక [illegible] ప్రారంభించుటకు నిర్ణయము గాగలదు.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad. Editor

మాన్సా రైతుల మనోనిశ్చయము

న్యాయపూరితమగు పన్ను విధానము యేర్పడువరకు సత్యాగ్రహము సాగింపబడుట

"సంస్థానమునందు నిర్బంధవిధానము ఆచరింప బడునంతవరకు, న్యాయమైన్నిస్తు విధాన మేర్పడువరకు మేము మనోనిశ్చయముతో సత్యాగ్రహ సమరము సాగించుట నిశ్చయము"

అహమదాబాద, మార్చి

ఇటీవల కొంతకాలమునుండి మాన్సా సంస్థానమునందు శిస్తువిధానపు మార్పుకై రైతుల వలన సత్యాగ్రహ సమరము తీవ్ర దీక్షతో, అమితోత్సాహముతో సాగింప బడుచున్నది. అహమదాబాదనుండి వెలువడు "స్పార్" యను ఆంగ్లపత్రికయందు సంస్థానవిషయము లిటుల ప్రకటింపబడినవి.

౧. ఈ మాన్సా సంస్థానము మహీకాంఠా రేజన్సియందు రాజప్రతినిధిగారి ప్రతినిధి అధీనమునందు గలదు.

౨. క్రీ.శ. ౧౯౨౪ సంగిలో యీ సంస్థానాధిపతికి దివాని, ఫౌజ్దారి అధికారములు సంప్రాప్తము లైనవి.

౩. ఈ సంస్థానాదాయము ౧౯౧౩ లో రు ౨౩,౪౦౦౦, ౧౯౧౯లో రు ౨,౦౦౦ ప్రస్తుతము రు ౧,౪౫,౦౦౦.

౪. ౧౯౧౩లో భూమిశిస్తువలన రు౧౫,౦౦౦

౫. ప్రక్కనగల బరోడా ప్రాంతమునందు యేకరమునకు రు ౪-౧౨-౨-౬.

౬. సహజముగా శిస్తునిర్ణయ సమయము ౩౦ సంగిలు, మాన్సాయందు ౧౦ సంగిలు. ఈ ౩౦-౪౦ సంగిలలో శిస్తులు ప్రతిశతి ౨౦౦నుండి ౩౦౦వరకు హెచ్చింపబడినటుల రైతులవాదము. దీనికై సంస్థానాధిపతులు అన్యాయాక్రమ మార్గము నవలంబించి నటుల రైతుల విశ్వాసము.

౭. ౧౯౨౧లో సంస్థానమువారు ప్రజాస్వత్వముల సంబంధములో కొన్ని నియమనిబంధనల ప్రకటించిరి. ఈ నియమము లన్నియు అధికారులవలననే యుల్లంఘింప బడినటుల

౮. రైతులవద్ద ఆధారములు గలవు.

సంస్థానాధిపతులు ప్రథమ సమయములలో అన్యాయపథ మవలంబించి రైతుల నుండి వీలగునంత ధనము లాగుకొనుచున్నారు. భూమిపై వారికి దీర్ఘకాలము నుండి యేర్పడిన హక్కుల హరించి జేయుచున్నారు. ప్రభుత్వమువారిని ప్రార్థించిన లాభము లేదని న్యాయస్థానముపై గ్రహించి దౌర్జన్యరహితమైన పన్నుల నిరాకరణోద్యమము ప్రారంభించిరి.

౯. సుమారు ౧౧౦౦ సంగిలకు పూర్వము రైతుల పూర్వజులుసంస్థానమును యేర్పరచినటుల, సంస్థానాధిపతులకు ౨౫౦ సంగిలనుండి అధిపత్య మేర్పడినటుల రైతులు వివరపరచుచున్నారు.

రైతుల దీక్ష

మాన్సారైతు లిటుల దీక్షా కంకణ బద్ధులైరి:—

మాన్సారైతుల సంఘమువారు రావుల్జీసాహెబు (సంస్థానాధిపతి గౌరవనామము) గారి సంతకముతో ౯ మార్చి ౧౯౩౮ తేదిన ప్రకటింపబడిన (రాజీ) సంఖ్యగల ఆజ్ఞను దీర్ఘముగా బాధ్యతాయుత ప్రవృత్తితో చింతించిరి. సంస్థానమందలి ౧౨ గ్రామముల రైతు లీవిషయమున నిశ్చయించుచున్నారు:—

రైతుల అభివృద్ధికి కృషియందు దుంచుకొని వారిహక్కులు సంగతించబడినటుల శిస్తుల నిర్ణయ పరిష్కారము జరుగవలయును. ప్రజల సౌహార్ద్రము సహకారమునకు మారు నిర్బంధ విధాన మాచరింపబడుచున్నంత కాలము, న్యాయ మేర్పడునంతవరకు, భూమిశిస్తు నిర్ణయమునందు న్యాయపద్ధతు లేర్పడువరకు మాన్సా రైతులు, పురుషులు, స్త్రీలు, సిద్ధమగు మనోనిశ్చయముతో రైతులకాదర్శములకుభిన్నముగా నుండు సుధ్యవర్తి సంఘముల పరిష్కారములు తిరస్కరించక, యీ సత్యాగ్రహసమరమును సాగించుటకు మనోవాక్కాయ కర్మలతో నిశ్చయించుచున్నారు."

అనేక శతాబ్దములనుండి యీ గ్రామముల భూములు యీరైతుల ఆధీనములో నుండుచుండుటచే రావల్జీగారు రైతులకు దీర్ఘకాలమునుండి ఏర్పడియున్న అనుభవాదికారములహక్కుల లో భోక్యము కలిగించుకొనజాలరు.

ఈభూములు రైతులు తమఆస్తిగా భావించుచున్నారు. సేద్యము, కృషి, వలయు ధనము రైతులు సమకూర్చుచున్నందున ఫలితముల ననుభవించుటకు రైతులకు సంపూర్ణ స్వాతంత్ర్యము గలదు. దీనివలన సేద్య ఫలితములు రైతులు నిరాటంకముగా అనుభవించగలరు. మాన్సా సంస్థానమునకు యీభూములనుండి న్యాయపూరితమగు శిస్తు వసూలు చేసుకొను స్వత్వముకలిగియుండుటు, ఈస్వత్వాచరణముకై సంస్థానాధికారులకు రైతులతో సహకార మొసరించు టత్యవసరము. ప్రస్తుతకాలమునందు పరిపాలనము పాలితుల ఆమోదము బడయు టత్యావశ్యకము ప్రజాపరిపాలనా మార్గముననుసరించి సంస్థానాధిపతులు పరిపాలనమేర్పరచు టత్యావశ్యకమని ఇండియా కార్యదర్శిగారు పార్లమెంటునందు వివరీకరించిరి. కాబట్టి మాన్సా ప్రజలగు మేము ముక్తకంఠముతో రావుల్జీగారికి మా అభిమతముల వివరీకరించుచున్నాము.

నోటీసు

ముబాద తాలూకా శివారెడ్డిపేట కాపురస్థులగు బెత్తాల యీరప్ప వల్ల శివప్పగారికి,

మీకు నేను భార్యనైయున్నను మీరింతవరకు నాపోషణ విషయమై విచారించకుండుటయేగాక నన్ను మీవద్దకు తీసుక వెళ్లకలుచుట లేదు. సుమారు ౧౫ సంగిలనుండి నేను నా సోదరుని గృహమునందే నివసించి జీవితము గడుపుచున్నాను. ౪ సంగిలకు పూర్వము కొందరు పెద్దమనుష్యులు గావించిన పరిష్కారమునకు మీరంగీకరించి నన్ను మీయింటికి గొనిపోయి ఒకసంవత్సరము వరకు తమవద్ద నుంచుకొంటిరి. ఆ సమయముననే నాకొక కూతురుపుట్టెను. తమవద్దయున్న కాలమున నాకన్నపానములు సరిగా నివ్వబడకుండుటచే యుపవాసముల వలన తేసారి నా సోదరునిల్లు చేరితిని. నాలుగు సంగిల వ్యవధి యగుచున్నను మీరు నాపోషణ విషయమై యాలోచించుటలేదు. ఓపికతో యింతకాలము పరులవద్ద అప్పుగైకొని మాతల్లి పిల్లపోషణ జరిగినది. ముందు నాకు అప్పు పహితము కలుగుమార్గము లేదు. ఇతరుల కింతమారాకి లివ్వవలసి యున్నది. కాబట్టి ఈనోటీసు చేసిన వారము రోజులలో మీరు యీ నాబాకీలు చెల్లించి నన్ను మీయింటికి గొనిపోవలసినది. అది జరగని పక్షమున మీకు నాపై యెట్టి హక్కుండదేరదు. ఆచారానుసారము నేను పునర్వివాహము చేసుకొనెదను. నోటీసు చిత్తులేనందున అవసర సమయమునందు పనికి వచ్చుటకై జాగ్రతగా నుంచగలరు.

మార్గపు సంగప్ప గారి గృహము అమీరుపేట, హైద్రాబాద.

ఇట్లు మీ భార్యనైన
బసవ లింగమ్మ

ప్రకటన

ఆనందభవనము అనుపేరుగల బంగ్లా అమ్మకము

బొగాతు తాలుకాలోని భూసారెడ్డిగూడెమునందు (మారేడుపల్లి కాలనీ సమీపమునగలదు), గల ఒకఅందమైన రెండంతస్తులగట్టిమేడ, వ్యవసాయయోగ్యమైన 7 ఎకరముల 23 గుంటలవిస్తీర్ణమగు స్థలముతో సహా (ఇందుతోటగూడ వేయవచ్చును) అమ్మకమునకు గలదు. ఇందు పొడవు 60 అడుగులు, వెడల్పు 30 అడుగులుగల రాతికట్టడముగల గట్టినూయి యొకటిగలదు. దీనికి రెండు మోటలుగలవు. ఒక ఎలక్ట్రికు పంపుగూడా గలదు. ఇంటిలో ఉత్తమమైన ఎలక్ట్రికు ఫిట్టింగులుగూడా గలవు. గదులలో వివిధములైన రంగులు వేయబడియున్నవి. ఆరు ఎలక్ట్రికు పంఖాలు, సంపూర్ణనూతనపద్ధతిపై నెలకొల్పబడిన ప్లషుసిస్టము గలదు. రెండు మోటారుఖానాలు, పరిచారకుల గదులుగలవు. వీనికి ఉత్తరదిశలో ఇనుపతీగెతో కంచెనాట బడియున్నది. దీనిని కొనదలచువారు నాగపూరు యునివర్సిటి కోశాధికారిగారి (నాగపూరు) ఉత్తర ప్రత్యుత్తరము జరుపవచ్చును. ఈసంబంధములో మరియేవేని వివరములు తెలియగోరువారు శ్రీ సి. హనుమంతరావు (మారేడుపల్లి కాలనీ సికింద్రాబాదు) గారి వలనగాని, శ్రీ రామాచారి హైకోర్టువకీలు (ఆబిదు రోడ్డు హైదరాబాదు) గారి వలనగాని వివరములను బడయవచ్చును.

దీవాన్బహద్దరు కే.వి. బ్రహ్మ అడ్వకేటు
ఏ.వి.యు.ఎం.బి.యు.

కోశాధికారి, నాగపూరు విశ్వవిద్యాలయము నాగపూరు (సి పి.)

[illegible]

౪౬ రిపై ద్రోహ నేరారోపణ

సివిల్ యుద్యోగస్థుల, సంపాదకుల అరెస్టులు

బర్లిన్, మార్చి ౨౫.

రహస్య పరిశోధక సంఘమువారు కొన్ని మాసములనుండి నాజీప్రభుత్వమును కూలద్రోయుటకు నిషిద్ధ సందేశముల, పత్రములద్వారా దేశమునందు ప్రచారము సలుపుచున్న కుట్రసంఘముల చూడ కనుగొనుటకు జరుపుచున్న ప్రయత్నము ఫలించినది. ఈకార్యములు జరుపుచున్న జర్మనీ స్వాతంత్ర్యపక్షపు నాయకుల వివరములు విదితము లైనవి.

ఇంతవరకు పోలీసువారు యీ సందర్భములో అరెస్టు చేసిన ౪౬ రిలో కొందరు స్త్రీలు సహితము గలరు. అరెస్టు చేయబడినవారలలో ౨ పత్రికా సంపాదకులు, కొందరు సివిల్ యుద్యోగస్థులు గలరు.

వీరలపై ద్రోహనేర మారోపింప బడినది. వీరల్ని కోర్టునందు విచారణ జరుగనున్నది.

తుఫాను ప్రళయము

నాసికు, మార్చి ౨౩

నిన్న సాయంకాలము భయంకరమగు తుఫాను గాలి వీచినది. భోన్స్లా కళాశాల ప్రారంభోత్సవమున కేర్పరచిన సామియానాలు కొద్దు జోరుల మారెరి క్రిందకూలుటచే అతిథులలో అనేకులు గాయపడిరి. వడగండ్ల వర్షమువలన మరింత భీతావహము హెచ్చెను. అనేక చెట్లు సమూలముగా పడిపోయినవి. ఇంటి కప్పులు యితరవస్తువులు గాలిపటములుగా నెగిరిపడుట చే నొకబాలుడు పెంకుల దెబ్బలవలన గాయపడెను. మరొకనికి తీవ్రమగు గాయము లేర్పడినటుల తెలియుచున్నది.

మద్యనిషేధ సంఘస్థాపన

(ఒక విలేఖరి)

హనుమాపురము, మార్చి ౨౫

రైతులలో ప్రజలలో విరివిగా నలవడి వారియందు దారిద్ర్యము, అవిద్యల యేర్పడుచున్న మద్యపాన పిశాచమును బారద్రోలుటకు అభివృద్ధిపక్షము వారి ప్రబోధమువలన వీరిలో చక్కని మనోనిశ్చయ మేర్పడి నిషేధసంఘము స్థాపింపబడినది. దీనికి అభివృద్ధిపక్ష సభ్యులగు సిర్ల లక్ష్మీనారాయణగారు ఠధ్యక్షులు, సారిసేని ధర్మయ్యగారు కార్యదర్శి, యేనుగు రాజయ్య. సీసయ్య మున్నగువారు పాలక సభ్యులుగా యెన్నుకొబడిరి. వీరందరు మంచి పట్టుదలతో నిషేధ ప్రచారము సలుపుచున్నారు.

గ్రంథాలయస్థాపన

(గోలకొండవిలేఖరి)

తేగంపేట, మార్చి ౨౫

ఇది జాగీరుగ్రామము, భువనగిరికి సుమారు రెండు మైళ్లదూరమునగలదు. ఈ ఫాల్గుణశుద్ధ ౧౫ తేదులలో గ్రామమందు శ్రీవేణుగోపాల స్వామి యుత్సవ మతివైభవముగా గ్రామప్రముఖులవలన జరుపబడినది. బీదల కన్నదానము విరివిగా జరుపబడినది. రాజాపేట పండితి భక్త సమాజమువారి భజనగాంధి జాగీర్దారుసా॥ గారు చాలా ఆనందభరితులైరి.

భువనగిరినుండి సుమారు ౨౦ మంది అభివృద్ధిపక్ష సభ్యులీ సందర్భమున యిచ్చటి కరుదెంచి ప్రజలలో చక్కని ప్రబోధము కలిగించుట వలన దేవాలయావరణమునందొక గ్రంథాలయము స్థాపింపబడినది. గ్రామస్థులందరు గ్రంథాలయాభివృద్ధికి తోడ్పడుట కుత్సాహవంతులైయున్నారు.

ఈగ్రామమునందు సుమారు ౨౦మంది అభివృద్ధిపక్షమున సభ్యులుగా చేరిరి.

గుల్బర్గా అల్లరులవార్తలో అతిశయోక్తులు

హైదరాబాదు-దక్కన్: మార్చి ౨౪

"గుల్బర్గాలో హోలీపండుగ సమయములో అల్లరులనుగూర్చి పత్రికలలో ప్రకటించబడిన వార్తలు అప్రమాణములు, గోరంతలను కొండంతలుజేయుచున్నవి. ౧౬ మార్చి ౧౯౩౮ రాత్రి సాయంకాలము ఒకడు చంపబడిన సంగతినిజమే. కాని పోలీసు వారలు వెంటనే పరిస్థితుల ను హద్దులో నుంచుకొని, పరిశోధనచేసి అనుమానితులను పట్టుకొనుటకు జాగ్రత్త గ్రహించిరి. అపుడు జనులు తమపనులను ఎప్పటి వలె చేసుకొను చున్నారు. అంతటను శాంతము గానున్నది. పోలీసు వెంట తెమింగారి పైబడి కొట్టిరను సంగతి నిరాధారము" అని ప్రభుత్వ ప్రకటనద్వారా ప్రభుత్వమువారి కమ్యూనిక ఒకటి వెలువడినది.

శ్రీధర్మకల్పవల్లి సద్బిరుదవి రాజమాన శ్రీమాతృ శ్రీశ్రీ రాణి సురభి వేంకట రత్నమాంబ మహారాణి ఆఫ్ జటప్రోలు సంస్థానమువారి పోషిత నాట్యకళావిశారద వి. రామయ్యగారి

కంపెని 24-3-38 తే. శివలీలలు నాటకము ప్రదర్శించిరి. తారకపాత్రను, నారదపాత్రను, మన్మథపాత్రయు ధరించినవారిని పురజనులు బహు కొనియాడిరి. 28-3-38 తే. సతీ అనసూయ ప్రదర్శింప నిశ్చయించినారు. యీ కంపెనికి పురజనులు సువర్ణపతకము నియ్యనిశ్చయించినారు.

రైల్లరాకపోకలు

H. E. H. ది నైజామ్సు స్టేటురైల్వే

(పెద్దలైను)

చేరుట

	సికింద్రాబాదు, (బి.జి.) గం.ని.	హైద్రాబాదు గం.ని.
నం, 11 ఖాజీపేట-హైద్రాబాద బి.జి. ప్యాసింజరు	6-26	7-1 (బి)
నం. 2 వాడీ-బెజవాడ ప్యాసింజరు	7-52	8-26
నం. 1 బెజవాడ హైద్రాబాద ప్యాసింజరు	15-0	15-41 (ఎ)
నం. 10 డ్రై విజయవాడ్-సికింద్రాబాద ప్యాసింజరు	20-30	2 -1

వెళ్లుట

నం. 9 సికింద్రాబాద-వల్లి విజయవాడ్ ప్యాసింజరు	7-20	7-56
నం 2 వాడి-బెజవాడ ప్యాసింజరు	8-46	8--9
నం. 12 హైద్రాబాద బి.జి.-ఖాజీపేట ప్యాసింజరు.	19-45	19-4 (బి)
నం. 1 సికింద్రాబాద-వాడి ప్యాసింజరు.	17-20	17-55 (బి)

(చిన్నలైను)

చేరుట

	సికింద్రాబాదు, (ఎ.జి.) గం.ని.	హైద్రాబాదు గం.ని.
నం, 31 మన్మాడ్-హైద్రాబాద యం.జి. ప్యాసింజరు	6-50	7-34
నం, 35 ద్రోణాచలం-సికింద్రాబాద-ప్యాసింజరు	18-50	18-18
నం. 33 మన్మాడ్-హైద్రాబాద ఎం.జి. ప్యాసింజరు	20-41	21-10
నం. 27 ద్రోణాచలం సికింద్రాబాదు ప్యాసింజరు	6- 0	5-25

వెళ్లుట

నం. 34 హైద్రాబాద ఎం.జి. మన్మాడ్ ప్యాసింజరు	7-33	6-50
నం. 36 సికింద్రాబాద-ద్రోణాచలం ప్యాసింజరు	7-0	7-24
నం. 32 హైద్రాబాద-యం.జి. మన్మాడ్ ప్యాసింజరు	20-0	19-5
నం. 8 సికింద్రాబాదు ద్రోణాచలం ప్యాసింజరు	22-0	22-20

నోటు:—

(ఎ) హైద్రాబాద బి.జి. చేరన పిదప సికింద్రాబాదచేర్చును, దానికి సికింద్రాబాద నుండి 17-20 గంటలకు బాడీకి యులు దేరును.

(బి) ఈబండ్లు ఖాజీపేటలో ఢిల్లి,మద్రాసు మధ్యవచ్చు, వెళ్లు గ్రాండుట్రంక్ యెక్స్‌ప్రెస్ బండ్లలో, వార్ధా బెజవాడమధ్యగల మెక్సైడ్ బండ్లతో కలవును.

చరిత్రోదయానికి పూర్వమే మాస్కి ప్రాముఖ్యత

మాస్కినదీప్రాంతములో భూగర్భమున ప్రాచీనవస్తు పరిశోధన ఫలితము

హైదరాబాదు మార్చి ౨౧

ప్రభుత్వ ప్రకటనశాఖనుండి ఈ క్రింది ప్రకటన వెలువడినది.

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారియొక్క అర్కియాలజీ శాఖవారు ఇటీవల ప్రాచీన నాగరికతా కేంద్రములను త్రవ్వి వెలుపలవేయుపనికి పూనుకొనినారు. రాయచూరును నైఋతిమూలన ౩౦ మైళ్ల దూరమందు మాస్కి నదిగట్టుపైనున్న మాస్కి అనుచోట త్రవ్వగా ఫలితములు లభించినవి. ఇప్పుడు ఈపట్టణములో ౪౦౦౦ మంది యున్నను, అక్కడ త్రవ్వగా కనపడినదానిని బట్టి, ఒకప్పుడు అది చాల గొప్పవిస్తీర్ణము, ప్రాముఖ్యతగల పట్టణమై యుండవలెనని తోచుచున్నది. త్రవ్వుచుండగా బంగారు, వెండి మొదలగు ముద్దలను కరగించి శుభ్రమైనలోహమును తీయుట కుపయోగింపబడెడి ఫర్నేసులును పూసలును, శంఖపుముదుగుల ముక్కలును కనపడినవి. మట్టిని జల్లెడపట్టించగా అనేకరంగులు, అకృతులుగల పూసలు చాలా కనిపించినవి. దీనివలన మాస్కి ఒకప్పుడు పూసలపరిశ్రమ మంచి అభివృద్ధిలోనున్న ప్రదేశమని తోచుచున్నది. పైతన్‌లో పూసలపరిశ్రమనుగూర్చియు, పాశ్చాత్యదేశములకు పూసలను ఎగుమతిచేయుటను గూర్చియు, ఆ దేశపు గ్రంథములలో వ్రాసియున్నారు. కాని ఇటీవల పరిశోధనవలన, అపూసలు మలయాదీవులు మున్నగు ప్రాచ్యదేశములకుగూడ ఎగుమతిచేయబడుచుండినట్లు నిరూపించబడుచున్నది. అయితే ఈ ప్రాచ్యదేశముల కెగుమతి క్రీస్తుశకము ౨వ, ౩ వ శతాబ్దులలో జరిగియుండెను.

ఇప్పుడు త్రవ్వగా బైటపడినవస్తువులను బట్టి ఉంగరములు, మురుగులు, కంకణములు, కమ్మలు మున్నగునటువంటి అనేకములైన ఆభరణములు శంఖముతో చేయబడుచుండెననియు శంఖపరిశ్రమ పూర్వకాలము మాస్కిలోని ముఖ్యపరిశ్రమలలో నొకటిగనుండవచ్చుననియు తోచుచున్నది. ఇసుకయిటుక మన్నుల మిశ్రణముతో చేసిన వస్తువులలో మనుష్యుల బొమ్మలును మృగముల బొమ్మలును, అంచులచుట్టును కొలువతో నచబడిన గుండ్రనిబిళ్లలును, ఇడుగాము బండ్ల చక్రములును, పూసలును ఉన్నవి. మనుష్యుల బొమ్మలు ఒక్కకాలము నాటివి కావు. విడుపైనదేహమును పొట్టికాళ్లును గలిగిన ఒక స్త్రీప్రతిమ చాల ప్రాతికాలము నాటిది. దానికిని మధ్యధరాసముద్ర తీరదేశములలో ముఖ్యముగా మాల్టాలో దొరికిన అటువంటి బొమ్మలకును పోలికలు కనబడుచున్నవి, బహుశా ఇది భూమాతబొమ్మ ఏమో! కొన్ని మనుష్యుల బొమ్మలు చక్కగా తీర్చి దిద్దినట్లు అగుపడుచున్నవి. వాటిపై అలంకారక్రియలుగూడ గలవు. ఇవి బహుశా క్రీస్తుశకారంభమునకుపూర్వము మూడవశతాబ్ది నాటివో లేక నాల్గవశతాబ్ది నాటివో అయియుండవలెను. ఒక గుర్రపుబొమ్మ చాల మొరటుగా తయారుచేయబడినట్టిది. దానిని చూచిన, ఆకాలములో వారలకు గుర్రము అంతగా పరిచయమైన జంతువుకాదని తోచును. అజంతాగుహాలలో చిత్రలేఖకులుగూడ ఈ బొమ్మను సరిగా చేయలేకపోయినారు. మణుల తో చేయబడిన వస్తువులలో నీలమణితో చేయబడిన చిన్న సన్నమొకటి దొరికినది. అది బహుశా ఒకసొమ్ముగా నుండవచ్చును, లేక ఆకాలమునాటి వారు దానిని ఉపయోగించియున్నట్లు సూచింపవచ్చును.

త్రవ్వునపుడు కనుపించిన కుండపెంకులును, పగులనికుండలును అనేకరకములవి ఉన్నవి. అందును నానాకాలముల నాటివిగ నుండవలెను. మనుష్యుల ఎముకలను నింపియున్న నల్లరంగుతోను పాలిష్ చేయబడిన పాత్రలు దొరికినవి. ఆఎముకలలో రెండు తలపుర్రెలు దొరికినవి. ఈతలపుర్రెలు పరిశోధనము "ఇండియను మ్యూజియము"నకు జంతుశాఖకు పంపబడినవి. వాటియజమానులనుగూర్చియు, వాటి కాలములనుగూర్చియు నివేదిక రాగలదు.

ముద్రతో కొన్ని బొమ్మలు వేయబడినవి. ఇప్పుడు దొరికిన బొమ్మలలో ఏనుగబొమ్మయు చాల మొరటుగా వేయబడియున్నది. చుట్టును కొలువతో లుచబడియున్న చక్రముయొక్క ఉపయోగమేమో తెలియుటలేదు. కాని కాని ఒక ప్రామాణికుడు ఇవి కర్ణ భూషణములని సూచించినాడు.

బంకమట్టి ఇసుకల మిశ్రణముతో చేసిన వస్తువులలో ఒకచక్రముపై ముద్ర వేసినట్లు కనపడుచున్నది. అది ఏముద్రయో స్పష్టముగ తెలియలేదు కాని, అక్షరములనుచూడగా రెండవ లేక మొదటిశతాబ్దికి సంబంధించినట్లు తోచుచున్నది. రెండంచుల శస్త్రపుకత్తులు, తులువులు, ఒంటియంచుకత్తులు కనబడినవి.

పైన చెప్పబడిన వస్తువులనుచూచిన ప్రసిద్ధి చరిత్రకాలము నాటికి పూర్వమందును చరిత్రకాలమందును మాస్కి చాల ముఖ్యప్రదేశముగ నుండెనని తేలుచున్నది. అంత్యక్రియలం దుపయోగింపబడు నల్లని ఎర్రని కుండపాత్రలు రాతిపనిముట్లు కత్తులు, క్రీ. శ. నకు పూర్వము ౧౦౦౦ వ సంవత్సరమునకు అంతకుముందు కాలమునకు సంబంధించినవియై యున్నవి. పూసలు, శాంకవస్తువులు, బంకమట్టి — ఇసుక బొమ్మలు క్రీ. శ. నకుపూర్వము ౨౦౦ శతాబ్దికి ౩౦౦ శతాబ్దికి లేక ఆరెంటి మధ్యకాలమునకు సంబంధించినవి. ముద్రలును, అలంకారపుపనితనముగల మట్టిపాత్రలును, కొన్ని బంకమట్టి — ఇసుకబొమ్మలు కొన్ని క్రీ. శ. పూర్వము ౩౦౦ వ॥ నాటివి,కొన్ని క్రీ.శ. పూ ౧౦౦ వ॥ నాటివి,మరికొన్ని ఆరెంటిమధ్యకాలమునకును సంబంధించినవి. గాజుమురుగులు కొన్నికూడ ఆదికాలమునకు సంబంధించియుండును, కాని వాటిలో అనేకములు తర్వాతికాలమునకు సంబంధించినవి.

ఈవిలువగల వస్తువులు శాస్త్రప్రకారము చేర్చబడి, అర్కియాలజీ శాఖచే పురావస్తువులోని వస్తుప్రదర్శనశాలయందు ప్రత్యేకశాఖలో అమర్చబడియున్నవి. ప్రజలు వాటిని ఎప్పుడును చూచెడికాలములో చూడవచ్చును.

—

మతద్వేషముల పురికొల్పకుడు

పత్రికలకును నాయకులకును విజ్ఞప్తి

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారి కమ్యూనిక్కు.

హైదరాబాదు (దక్కన్): మార్చి ౨౧

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారి ఈ క్రింది కమ్యూనిక్కు ప్రకటనశాఖ ద్వారా వెలువడినది:—

కొన్ని స్థానిక వార్తాపత్రికలు ఈ సంస్థానములో మతద్వేషములను పురికొలుపునవిగ పరిగణింపబడు వ్యాసములను ప్రకటించుచున్నవి. మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారికిది విచారము కలిగించుచున్నది. అట్టిప్రచారమును ఎవరు చేసినను ఇదివరకు దానివిషయములో చర్యలు గైకొనబడియుండెను. కాని ఇప్పుడు అట్టిచర్య గైకొనుటకుపూర్వము అన్ని తెగలవారల అభిప్రాయములను ప్రతిఫలింపజేయు వార్తాపత్రికలను, ఇప్పుడు కొన్నిపత్రికలు చేయుచున్నట్లు, సంస్థానములో వివిధమతస్థులమధ్య నామరస్యాభివృద్ధిని ఆటంకపరచక, ప్రోత్సహించుట తమ బాధ్యతయని గుర్తించుటకై విన్నవించుటయుచిత మని తలచబడినది. అన్ని తెగలవారల నాయకులను సంస్థానముయొక్కయు, మొత్తముమీద ప్రజలయొక్కయు క్షేమమునకై గాక, వారలు ఏతెగవారల ప్రతినిధులుగ నున్నారో ఆ తెగవారల క్షేమముకొరకును, పరస్పరదూషణలు చేసికొనుటను లేక పరస్పరము అనుమానించుచు, ద్వేషించు పరిస్థితులను కల్పించుటను మానుటకై ప్రార్థించబడినారు. అట్లే వార్తాపత్రికలవారలును అన్నిమతస్థుల పరస్పర సహకారమునకును, ఐకమత్యమునకును మాత్రమే గాక తాము సమర్థించదలచిన చిన్న క్షేమలాభములకొరకును ఆదేవిధముగ కట్టుబాటును వహించుటకు ప్రార్థించబడుచున్నారు. పరస్పరసహనభావముకొరకు మరేదృష్టితో గాని తలపెట్టబడిన ప్రచారము ఉద్రేకము కలిగించుట, దూషణలను రేపుటవలన ఏవాదముయొక్కగాని సహేతుకత్వమును గూర్చి సంశయమును కలిగించుటకు మాత్రమే తోడ్పడగలదు. మరియు, సర్వముయొక్క క్షేమములకు వ్యతిరేకము కానంతవరకు శాఖల నుగూర్చిన అభిప్రాయములవిషయములో సామరస్యముతోగూడిన సమాన్వయము సాధ్యమగునట్టున్న సందర్భములలోగూడ, అట్టిదృష్టిని వెల్లడించుటచే సానుభూతి సమన్వయములు చెడిపోగలవు. కాబట్టి ప్రస్తుతవిజ్ఞప్తివల్ల మంచి ఫలితము కలుగునని ఆశించబడుచున్నది. అది కుదరనిచో మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు సర్వప్రజల క్షేమసంరక్షణకై తగినచర్యలు గైకొనవలసివచ్చును.

ఇదేసందర్భములో, కొందరువ్యక్తులును కొన్ని సంఘములును మతద్వేషములను పురికొల్పుటయే తమఉద్దేశ్యముగ పెట్టుకొన్నందుచేత నో లేక ఇదివరకు అట్టిఆశయమే వెల్లడించియున్నందువలననో ఈరాష్ట్రములో వార్తాపత్రికలను స్థాపించుటకు అనుమతి నిరాకరింపబడినవారలు ఈరాష్ట్రముయొక్క అధికారావరణకు వెలుపలనుండు ప్రక్కప్రదేశములకు పోయి అక్కడ వార్తాపత్రికలను స్థాపించి, అక్కడినుండి ఈరాష్ట్రములో మతద్వేషములు పురికొల్పునవిగ లేక పురికొల్పునవిగ పరిగణింపబడు ప్రచారము సాగించుటకై తమ సర్వశక్తులను వినియోగించుచున్నారని మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు ప్రజాక్షేమము రక్షించుటకై మరియేమార్గము సాగకపోయిననేగాని, వార్తాపత్రికలను నిషేధించుట కిష్టపడరు. కాని అట్టి చర్య విధిలేక గైకొనుటకుముందు వారలు అట్టి వార్తాపత్రికల దృష్టికై నివేదనము తేగోరుచున్నారు. మరియు వివిధమతస్థుల ఐకమత్యశ్రేయస్సుకై వారలు అందనుసరించి సామరస్యమును పరస్పరగౌరవమును పోషించవలసినచోట ద్వేషమును ఈర్ష్యను కలిగించు ఫలితముగల ప్రచారము చేయకుందురని ప్రభుత్వమువారు ఆశించుచున్నారు.

—

ఆరోగ్యము వైద్యము

భోజనము

డా. పి. బి. ఎ. ఆచార్య

విస్తరియందు భోజనమునకు కూర్చొనినప్పుడు నిర్మలమగు మనస్సుకలిగియుండవలెను. లేనిచో ఆహారము సరిగ జీర్ణం కాకపోవుటయు గూడ సంభవించును కనుక మనస్సునందెట్టి ధమగు విచారమునుగాని కల్మషమునుగాని ఉంచుకొనక శాంతముగ నుండవలెను. శుద్ధాహారముతో భోజనమునకు గడంగవలెను. భోజన ప్రారంభమున అల్లము, సైంధవలవణమును పరిమితముగ భుజించుట యలవాటు చేసికొనినచో బాగుగ అగ్నిదీప్తి కలిగి, జిహ్వ ఆహారవాళములందు మలినములేక అన్నము రుచికరమైయుండును.

అన్న స్వరూపము

అన్నమును కొందరు శాస్త్రకారులు త్రిమూర్త్యాత్మకముగ చెప్పెదరు. అన్నము తినుటవలననే శరీరమునకు బలముకలిగి శుక్రోత్పత్తియు తద్వారా సంతానోత్పత్తియు కలుగుటవలన సృష్టికారకుడగు బ్రహ్మస్వరూపముగను, అన్నము తినుటవలననే జీవి నాయిగ జీవించగలుగుచున్నాడనియు కాబట్టి అన్నము జగద్రక్షకుడగు విష్ణుస్వరూపమనియు, అట్లే ఆహారమును అమితముగను చేతికందిన ప్రతివస్తువును తినుచుండుటవలన ఒక్కొక్కప్పుడు శరీరమునకు చాల జబ్బుచేసి మరణముకూడ కలుగుచున్నదనియు కనుక సంహారకర్తయగు శివస్వరూపమనియు ఇట్లు అన్నమును త్రిమూర్త్యాత్మకముగా వర్ణించబడెదనియు "అన్నంపరబ్రహ్మ" అని వేదప్రమాణ ప్రకారము గ్రహించబడియున్నది,

అన్నముయొక్క ప్రాశస్త్యమును మనస్సునతలపోయు మధురపదార్థము మొట్టమొదట రుచిచూచి మధ్యను చేదు ఉప్పు పులుపురసముల ను ఆటుతర్వాత కారమును వగరురసమును క్రమముగ భుజించుట ప్రశస్తము. ఏలనన వ్యాధికారకములగు వాతపిత్తకఫములు భోజనముయొక్క ఆది, మధ్య, అంతకాలములయందు క్రమముగ ప్రకోపము కలిగియుండును.

"......................
ఆదిమధ్యాంతకాలేషు వాతపిత్త కఫాక్రమాత్"

అట్లాయాసమయములలో కుపితములైన దోషములగు వాతపిత్తకఫములు శాంతింపజేయబడవలెనన్నచో తద్దోషహార రసముగలఆహారము నే వాడవలెను. కనుక భోజనప్రారంభమున ప్రకోపించియుండు వాతమును హరించునది స్వాదురసము కాబట్టియు "తత్రాదౌ మధురం భుంజీత......" ప్రప్రథమమున తీపివస్తువను తిని వాతమును పోగొట్టుకొనవలెను. కనుక మనవారు బెల్లముగాని చక్కెరగాని మొట్టమొదట వడ్డించెదరు. ఆటుతరువాత భోజనమునమధ్యకాలము ప్రకోపించియుండునది పిత్తముగాన తద్దోషహారి రసమగు చేదును వాడవలయునని చెప్పబడినది. "కషాయతిక్త మధురాః పిత్తం ......" కనుక మధ్యను చేదురసము కలిగిన వస్తువును తిని పిత్తప్రకోపమును శాంతింపజేయవలెను. ఇక్కడ లవణరసముకూడ నుపయోగింపవచ్చునని చెప్పబడినందున ఒక్క సందేహము కలుగవచ్చును. ఏమన:— "లవణము పిత్తప్రకోపకారమా? అని—ఐనచో లవణరసము విపాకమున మధుర విపాకముగ మారును కాబట్టి మధురరసముగ పనిచేయును. ఇదికాక భోజన మధ్యకాలము భుజింపదగినదే, అంతమున అంత్యమున ప్రకోపించియుండునది కఫము కాన కఫదోషహారములు అగు కటుతిక్తకషాయరసములు వాడుటచేతను— "..... కట్వమ్లలవణ తీక్ష్ణోష్ణ రూక్ష కఫం" భోజనాంతమున కారముగల పదార్థములు తినవలెనని చెప్పబడినది. కనుక యీరసక్రమమున భుజించెడివారికి భోజనసంబంధమైన వ్యాధియేమియు కలుగజాలదు.

ఫలములలో భోజనము ప్రారంభింపబడుటకు పూర్వమే నారింజ, కమలా, కొబ్బరి మొదలగువాటిని తినవలెను. భోజనానంతరము పైవాటిని తినరాదు. అరటి, దోస మొదలగువాటిని అంతరకమే వాడవలెను. పరగడుపున అనగా వట్టికడుపున పాలసా, రేగు, అల్లి, చింత, నారింజ, తాటి, కొబ్బరి, అరటి, ఉసిరిక, మామిడిపండ్లను తినరాదు. ఆకలి ఎక్కువగానున్నప్పుడు గురుపదార్థముగుమినపపప్పుతో చేయబడినపదార్థములను వాడవలెను. కాని భోజనానంతరమెప్పుడు వాడరాదు. భోజన ప్రారంభమున కఠినపదార్థములను, మధ్యను మృదువైనవియు మెత్తనిపదార్థములను వాడవలెను. అంత్యమున కేవలము అన్నములను ద్రవపదార్థములనే వాడవలెను సైక్రిముగా నీకొనిన ఆహారము శరీరమున కమృతతుల్యమై ఎట్టివ్యాధిని సమీపమునకు రానీయక కాపాడి రక్షించును. మధురరస భోజనము రక్తమును, అమ్ల రసాహారము—మజ్జను, లవణరసపదార్థము—అస్థియు, కటురసమువృ—మేధస్సును, తిక్తరసము—మాంసమును, కషాయరసము రసమాంసములను, స్వాదురసము లు—వీర్యమును పుట్టించి ఈవిధముగ సప్తధాతువులను వృద్ధిజేయుచు మానవునకు జీవముకలిగించుచు పోషించును,

అన్న (ఆహార) విభాగము

ఆహారము ౧. చోష్యము ౨. పేయము, ౩. లేహ్యము ౪. భోజ్యము ౫. భక్ష్యము ౬. చర్వ్యము అని ఆరువిధములు. వీనిలో ఒకదానికంటె ఒకటి క్రమముగ గురుత్వము గలిగించును. ఇందుకొన్ని సహజముగా గురుపదార్థములగును కొన్ని సంపర్కజన్యగురుత్వముగల పదార్థములుగను ఉండును. ఉదా— పెరుగు, మినుములు, సహజగురువులు. నెయ్యి చక్కెరలతో కలిసినచో కొన్నివస్తువులు సంపర్కగురుత్వపదార్థములుగ మారును; గురుపదార్థము జీర్ణమగుటకు చాలకాలము పట్టును. కొబ్బట్టి సగము కడుపు నిండువరకే తినవలెను. లఘుపదార్థములైనను నాల్గవభాగము ఆకలి మిగిలియున్నంతవరకే భుజించుట శ్రేష్టము. విరుద్ధాహారము(అనగా పరస్పరము కలుపగూడని వెందువస్తువులు కలిపి, తినగూడదు. అట్లు తినినచో జఠరాగ్ని సంబంధమైన వ్యాధులు కలిగి శరీరమును చంపును.

విరుద్ధ వస్తువులు

మనము తినువస్తువులలో కొన్నివస్తువులు ఒకేసమయమున కలిపి వేరించినయెడల విరుద్ధగుణములు కలిగి యగుటచేత శరీరమునకు హానికలుగజేయును.

౧. పాలతో—పులుపురసవస్తువులను, ౨. పెరుగుతో కోడి, దున్నల మాంసములను, ౩. మినపపప్పు—ముల్లంగి, ౪. నిమ్మపండుతో మినపపప్పు, పెరుగు. పాలు, నెయ్యి, బెల్లములను ౫. అరటిపండుతో—మజ్జిగ, పెరుగు, తాటిపండ్లను, ౬. ఉడతమాంసముతో—పందిమాంసమును కలిపి సేవించిన విరోధించును. ౭.పాలు—లవణము, ఉప్పు, ౮. తేనె—నెయ్యి, ౯. తేనె—త్రిఫలము. ౧౦. తేనె—నీరు, ౧౧. తేనె—తైలము, వస, ౧౨. తేనె—నెయ్యి, వస, మొదలగు వస్తువులు సమానభాగములుగ కలిపినచో విరోధించును.

తేనెకాచిగాని వేడివస్తువులతో కలిపిగాని వాడినచో విరోధించును.

ఆకలినిబట్టి తినవలెను. బాగుగా ఆకలివేసియున్నప్పుడు కొద్దిగ తేటిని సంతృప్తి పడినచో ఆయాహారము చాలకపోవుటచే శరీరబలము తగ్గిపోయి దుర్బలుడగును. కనుక ఆకలినిబట్టి తినుచుండవలెను,

అట్లే ఆకలిగానప్పుడు విపరీతముగా తినెడిచో తినిన ఆహారము జీర్ణముకాకపోవుటచే అజీర్ణము మొదలగువ్యాధులు కలిగి మానవుని చంపును.

కడుపులోకమును నాల్గు భాగములుగ భాగించుకొని రెండుభాగములు అన్నమును ఒక భాగమునందు నీటిని నింపవలెను. నాల్గవభాగము వాయు సంచారమునకై ఖాళీగనే విడిచిపెట్టవలెను అప్పుడే బాగుగాజీర్ణమై శరీరము ఆరోగ్యవంతముగ నుండును.

కఠిన పదార్థము తినినవెంటనే జలము త్రాగుచుండవలెను. భోజనాంతమున మరల సంతృప్తిగ నీరుత్రాగుటకూడ మంచిదే

భోజన ప్రారంభమునవనే ఎక్కువగా నీరు త్రాగినచో నీటితోనే కడుపునిండుటయు ఇతరాహారము సరిగ భుజించలేకపోవుటయు ఏర్పడును, అందువలన శరీరమునకు బలముకలుగకక్షీణించిపోవును. భోజనమధ్యమున నీరు త్రాగినచో సగమాహారము శరీరమున ప్రవేశించియుండును గాన అంతవరకు జీర్ణమై శరీరమునకు కొంతబలముకలిగి మరికొక్క కల్మషముకొనుస్థూలముగ నుండకను మధ్యమ ప్రమాణము కలిగియుండును. ఇంక భోజనాంతమున జలము త్రాగుటవలన కడుపునిండతినిన ఆహారము బాగుగాజీర్ణమై శరీరమునకు సంపూర్తిగ బలము కలిగి స్థూలమగును. కఫమెక్కువగా వృద్ధియై మేదస్సు వృద్ధిచెంది శరీరమును లావెక్కించును, కనుక భోజన మధ్యమునవే బాగుగా నీరు త్రాగవలెను. కడుపు నిండినట్లుండునుగదాయని అధికముగా కట్టెకడుపున నీరుత్రాగియుండరాదు. అవిధముగాత్రాగినచో జలోదరము మొదలగు అనేక వ్యాధులుత్పత్తి చెందును భోజనాంతమున నోటిని బాగుగాపుక్కిలించి కడిగివేయవలెను. లేనిచో దంతములమధ్య నిలిచిపోనిన పదార్థములుకుళ్లి వాసనగొట్టి "పయోరియా" మొదలగు అనేక దంతరోగములు కలిగించును కనుక దంతములమధ్య ఎట్టి పదార్థము నిలువయుండనీయక బాగుగా పుక్కిలించి ఉమ్మివేయవలెను.

భోజనానంతరము కొంత విశ్రాంతినితప్పక తీసుకొనవలెను. లేనిచో శరీరమున కాయాసముకలిగి ఆహారము బాగుగా జీర్ణముకాదు. భోజనము చేసినవెంటనే పాలుత్రాగరాదు. ఏలనన లోపలనున్న ఆహారము జీర్ణముకానంతనే పును మరల పాలుత్రాగినచో ఇదివరకో సగము జీర్ణమైగాని జీర్ణముకాబోవు స్థితిలో నున్నట్టిగాని ఆహారము పులుపు ఉప్పుకారము మొదలగువాటితోకలిసి పాలు విరుద్ధాహారముగ పరిణమించవచ్చును— గాన పాలను సేవించుట లోకూడ సమయాసమయములను గుర్తించి త్రాగవలెను—

The only Leading National *Bi-weekly* of the Andhra Provinces.

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

GOLKONDA The only out-standing effective medium for the ventilation of views and grievances of 70,00,000 Andhras of the Premier State

Volume 12 | Hyderabad-Dn. | Monday 28 th March 1938 | Number 90

నిజామాబాదు హిందుప్రముఖుల అరెస్టుల వృత్తాంతము

అరెస్టు చేయబడిన వారలను కొట్టలేదు, అవమాన పరచలేదు

ప్రభుత్వమువారి ప్రకటన

హైదరాబాదు-దక్కన్, మార్చి ౨౭

నిజామాబాదులో మొహరం ౧౦ వ రోజు నాడు అల్లరులు కలుగవచ్చునని భయముకలుగుటచే అసందర్భముగ కొందరు హిందూ ప్రముఖులను అరెస్టుచేసియుండిరి. ఆ అరెస్టులను గూర్చిన వార్తలు కొన్ని తప్పులుగానున్నట్లు ప్రభుత్వమువారి దృష్టికి తేబడినవి. సత్యవిషయములు ఈక్రిందివిధముగనున్నవి:—

బక్రీదు నాడు కచ్చిమసీదులో ఖుర్బాని జరుగుటవల్ల నిజామాబాదుపట్టణములో హిందూ ముసల్మానుల మనస్సులు పరస్పరము ద్వేషపూరితములైయుండెను. మొహరం సమీపించుచుండగా రెండుతెగలవారల సంబంధములు అంతకంతకు చెడసాగెను. స్థానికాధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గమనించుచుండిరి. ...

సిల్వర్ జూబ్లీ మాఫీలు తిరిగివసూలుచేయబడుట

౧౦౦ రూప్యముల లోపల బాకీలకే మాఫీలు

(గోలకొండ విలేఖరి)

పటియాలా మహారాజు దివంగతులైరి

సంస్థానమునందు దాఖల గోషాలము దుఃఖసముద్రమునందు మునిగిరి

హాలిన్సుగారి రాక

(గోలకొండ విలేఖరి)

పటియాలా మరణముపై దుఃఖ ప్రకటనము

మహారాజుగారి దహనక్రియలు

మనకు నష్టమగునట్లున్ననే యుద్ధములో దిగెదము

జెకోస్లోవేకియాలో మనకు కావలసినది లేనందున దానికై యుద్ధములో దిగజాలము

బ్రిటిషు పార్లమెంటులో ప్రధాన మంత్రి ప్రకటనము

విషయములో ప్రభుత్వమువారిష్టపడునట్టి విషయము గాదిది"

జెకోస్లోవేకియా స్వాతంత్ర్యమునకు జర్మనీ భంగము కలిగించునట్లున్నచో, ఆ స్వాతంత్ర్యమును సంరక్షించుటకు ఇతరదేశములతోడ్పాటును సమకూర్చదలచి రష్యా ప్రభుత్వమువారు అవిషయము నాలోచించుటకై ఒక సమావేశమునకు రావలసినదిగ అనేక దేశముల ప్రభుత్వములకు ఆహ్వానములను పంపిరి. బ్రిటిషు ప్రభుత్వమువారు అఆహ్వానము నంగీకరింతురాయను ప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచు ప్రధాని చేంబర్లేను గారు ఇట్లు చెప్పిరి: "సూచితమైన సమావేశము విడివిడివర్గము లేర్పడుటకు ప్రోత్సాహ మొసంగును. ఇది యూరపీయ శాంతికి భంగకరముగ నుండగలదు.

ప్రతికూలపక్షమందున్న లేబరుపక్ష నాయకుడగు సి. అర్. అట్లీగారు ఛేంబర్లేనుగారి సమాధానమును విమర్శించుచు నిట్లుచెప్పిరి. "ఇప్పుడు దౌర్బల్యములేక అనిశ్చయము గల విధానమంత ఉపద్రవకరమైనదేదియు లేదు. చేంబర్లేనుగారి ఉపన్యాసము నిశ్చయము,విశ్వాసములను సూచించునట్టిదై యుండవలసిన మాట. కాని అందులో అదిలేదు. ప్రభుత్వమువారు ప్రస్తుతసమయమెంత ఉపద్రవభూయిష్ఠమో గ్రహించియుండలేదు. ఇదిఉపేక్షారూపమైన చర్యగైకొనుసమయము గాదనియు తీక్ష్ణచర్యగైకొనదగిన సమయమకియు ప్రభుత్వమువారు గ్రహించియుండలేదు.

లిబిరల్ పక్ష నాయకుడగు సర్ అర్చిబాల్డు సింక్లెయిరు గారు ఇట్లుచెప్పిరి "అబిసీనియా చైనా, డాన్జిగ్, స్పెయిన్, అస్ట్రియా దేశములలో నేడు సంధులను, వాగ్దానములను అతిక్రమించి బలప్రయోగము చేయుటను మనము గాంచుచున్నాము. హర్ హిట్లర్ గారిని, సీనార్ ముసోలినిగారిని అడ్డులేక ఇట్లు నడువ నిచ్చినచో త్వరలో మనముకూడ వారల దెబ్బ తిన్నవారలలో చేరగలము. ౧౯౧౯లో నె యీ స్వాతంత్ర్యముతో మనకేమి ప్రయోజనముండెనో నేడు జెకోస్లోవేకియా స్వాతంత్ర్యముతోను మనకదే ప్రయోజనము గలదు.

చర్చకు దన డివిజను కోరబడలేదు, చర్చింపబడిన చిత్తుచట్టము సవాలు చేయబడకుండ ఆమోదించబడెను.

స్వాలెస్టయినులో మతగురువుల అధికారము తొలగించబడుట

హైకోర్టు జడ్జీలు మున్నగు గొప్పగొప్ప ఉద్యోగులను తొలగించుట

ప్రభుత్వమువారి క్రొత్తచర్యలు

ఇందువలన ముసల్మాను ప్రజాభిప్రాయములో అతనికి చాల గొప్ప పలుకుబడియుండెను.

అభివృద్ధిపక్ష ప్రబోధము

ప్రజల సహకారము

(గోలకొండ విలేఖరి)

హైదరాబాదు: మార్చి ౨౬

ఆంధ్రమహాసభ అభివృద్ధిపక్షము అధ్యక్షులగు శ్రీ సురవరము ప్రతాపరెడ్డి గారును, శ్రీ బొజ్జం నరసింలు గారును ఎల్. వి. రామయ్యగారును ఈనెల మొదటివారమునందు మహబూబునగర జిల్లాయందు ఆంధ్రోద్యమప్రచారము గావించిరి. ఆంధ్రమహాసభ కార్యక్రమమును విశాలపరచి, ఆంధ్రుల యభివృద్ధికై నిరంతరకృషి సలుపుటకై స్థాపింపబడిన అభివృద్ధిపక్షముయొక్క ఆశయములను గ్రామప్రజలకు ప్రబోధించిరి పైప్రముఖులకు శ్రీ పి. కృష్ణమూర్తి పంతులు గారును, పేరూరుగ్రామములోని జమీందారులగు శ్రీ కె. కృష్ణారెడ్డి గారును, శ్రీ బాలిరెడ్డిగారు దుప్పల్లి గ్రామ ప్రముఖులగు శ్రీ వెల్లరెడ్డి ను, అర్మూరు రెడ్డి ప్రముఖులగు శ్రీ వెల్లరెడ్డి గారును పక్షముయొక్క ఆశయములతో నేకీభవించుచు, పక్షముయొక్క అభివృద్ధికై నిరంతర కృషిసలిపెదమని వాగ్దానమొసగిరి. సభ్యులను అధికసంఖ్యాకులుగా చేర్చుటకు వీరు ప్రయత్నించుచున్నారు.